నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
10 | శనివారం 10 మే 2025 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD




దండేపల్లి : గూడెం ఆలయంలో పూజలు చేస్తున్న హనుమాన్ దీక్షాపరులు



ఆసిఫాబాద్ టౌన్ : ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి



బెల్లంపల్లి బుగ్గ దేవాయలంలో పూజలు చేస్తున్న నాయకులు

# సైనికా విజయీభవ

## ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొంటున్న జవాన్‌లకు ఆశీర్వచనాలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. హోమాలు
- మందమర్రిలో సంబురాలు..
- జై భారత్.. జై జవాన్ అంటూ నినాదాలు
- ఆదిలాబాద్‌లో న్యాయవాదుల ర్యాలీ
- అమరుడైన ఆర్మీ జవాన్ మురళీనాయక్‌కు నివాళి





మందమర్రి, మే 9 : పహల్గాం దాడికి ప్రతికారంగా భారత ప్రభుత్వం చేపడుతున్న ఆపరేషన్ సిందూర్‌పై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు సంబురాలు నిర్వహిస్తున్నారు. సైన్యం పనితీరు, పరాక్రమాలపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక భారత సైన్యానికి మద్దతుగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అభిషేకాలు, అర్చనలు చేయిస్తున్నారు. సైనికా.. విజయోస్తు.. అంటూ ఆశీర్వచనాలు అందిస్తున్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో బీజేపీ శ్రేణులు, వ్యాపారస్తులు సంబురాలు చేశారు. పట్టణంలోని పలు కాలనీల గుండా ర్యాలీ తీశారు. 'జై భారత్.. జై జవాన్' అంటూ నినాదాలు చేశారు. పాతబస్టాండ్ చౌరస్తాలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీజేపీ నాయకులు, పాత బస్టాండ్ ఏరియా వ్యాపారస్తుల సంఘం నాయకులు అందుగుల శ్రీనివాస్, వడ్లకొండ కనకయ్య గౌడ్, దీక్షితులు, వినయ్, రంగు శ్రీనివాస్, మార్త కుమార్, కనకయ్య పాల్గొన్నారు.

దండేపల్లి, మే 9 : హైదరాబాద్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు గూడెం సత్యనారాయణస్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

బెల్లంపల్లి, మే 9 : మండలంలోని బుగ్గరాజరాజేశ్వర స్వామి ఆలయంలో చైర్‌పర్సన్ మాసాడి శ్రీదేవి-శ్రీరాములు ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. యుద్ధంలో ఆర్మీ జవాన్లు, దేశ ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదని దేవున్ని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు వారు తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యాల ఏమాజీ, మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, నాయకులు గోవర్ధన్, శ్రావణ్‌కుమార్, వెంకటస్వామి, ఆలయ ఈవో బాపురెడ్డి పాల్గొన్నారు.



మందమర్రిలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు, వ్యాపారులు

ఆసిఫాబాద్ టౌన్, మే 9 : జిల్లా కేంద్రంలోని కేశవనాథ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఒజ్జల నరేశ్ శర్మ, శిరీశ్‌శర్మ అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం నిర్వహించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ పాకిస్తాన్‌పై విరోచిత పారోటానికి దిగిన సైనికులకు రాజకీయాలకు అతీతంగా అండగా ఉండాల్సిన అవసరముందన్నారు. భారత్ మాతాకీ జై.. అంటూ నినాదాలు చేశారు. వైరాగడె మనోజ్, సుగుణాకర్, కాంద్రె విశాల్, గంధం శ్రీనివాస్, రవికుమార్ జోషి, శంకర్రావ్, సురేశ్‌చారి, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద, మే 9 : మండల కేంద్రంలోని శుక్రవారం అమ్మవారికి లక్ష్మణచాంద గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జైనథ్, మే 9 : జైనథ్ మండలకేంద్రంలోని లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సీ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ రుకేశ్ రెడ్డి, సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, జైనథ్ పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు గడ్డం జగదీశ్ రెడ్డి, రాజన్న, గంగారెడ్డి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎదులాపురం, మే 9 : పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో భారత సైన్యం విజయం సాధించాలని కాంక్షిస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని అతి పురాతనమైన మార్వాడీ ధర్మశాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఎదులాపురం, మే 9 : ఆదిలాబాద్ పట్టణంలో న్యాయవాదులు ర్యాలీ తీశారు. జాతీయ జెండాలను చేత పట్టుకొని 'భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలతో హోరెత్తించారు. జిల్లా కోర్టు నుంచి కలెక్టర్ చౌక్ మీదుగా ర్యాలీ తీశారు. ఈ మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేశ్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకరంగా సరిహద్దులోని అమాయక ప్రజలపై పాక్ దాడులు చేయడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మురళీనాయక్‌కు నివాళి

భైంసా, మే, 9 : పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడి అమరుడైన ఆర్మీ జవాన్ ఎం. మురళీ నాయక్‌కు హనుమాన్ దీక్షాపరులు సంతాపం తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కిసాన్ గల్లీలో రోకడేశ్వర హనుమాన్ ఆలయంలో హనుమాన్ దీక్షా సేవా సమితి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి మురళీనాయక్ ఆత్మకు శాంతి కలగాలని అంజన్నను వేడుకున్నారు. జవాన్ కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని ప్రత్యేక పూజలు చేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్తాన్‌పై చేస్తున్న యుద్ధంలో భారత జవాన్లు విజయం సాధించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కోర్వ చిన్నన్న, స్వాములు కోర్వ శ్రీకాంత్, సంతోష్, నిఖిలి భోజన్న, దత్తాద్రి, కారిగిరి రాజు, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్, మే 9 : వీర జవాన్ మురళీనాయక్ మృతికి సంతాపకంగా స్థానిక వినాయక్ చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు గ్రామస్తులు, నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ తీసి నివాళులర్పించారు. జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, నాయకులు రితేశ్ రాథోడ్, జగన్, రమేశ్, వెంకటేశ్ నాయకులు ఉన్నారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి


**ఈ నెల 20న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలి**

- కేసీఆర్‌తోనే సింగరేణిలో 20 వేల మంది యువకులకు ఉద్యోగాలు
- టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి
- 100 మంది చేరిక

శ్రీరాంపూర్, మే 9 : ఉద్యమ స్ఫూర్తితో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పిలుపునిచ్చా రు. శుక్రవారం శ్రీరాంపూర్‌లోని ఎస్సార్పీ-3 గనిపై ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. సింగరేణిలో కేసీఆర్ వల్లే నేడు యువ కార్మికులు నిండుకున్నారని, 20వేల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత ఆయనదేనని కొనియాడారు. సింగరేణి సంస్థ ఉన్నంత వరకూ కేసీఆర్‌ను యువ కార్మికులు మరిచిపోలేరన్నారు. 15 వేల మంది కారుణ్యం ద్వారా, 5 వేల మంది ఎక్స్‌టర్నల్ నోటీఫికేషన్ ద్వారా పనిచేస్తున్నారన్నారు. కారుణ్య ఉద్యోగాలు లేకుంటే ఈ రోజు సంస్థలో కేవలం 20వేల మంది మాత్రమే ఉండేవారన్నారు. నాడు పోరాడి తెలంగాణ సాధించుకున్న వీరులే.. నేడు సింగరేణి కార్మికులుగా ఉన్నారని చెప్పారు. కేంద్రం గనులను ప్రైవేటీకరించాలని చూస్తే కేసీఆర్ సర్కారు తిప్పికొట్టిందన్నారు. తిరిగి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేంద్రంతో కుమ్మక్కై గనుల వేలానికి పాల్పడుతున్నదని, యువ కార్మికులు ఉద్యోగ భద్రత కోసం పోరాటం చేయాలని, ఈ నెల 20న చేపట్టే దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్రం కార్మిక చట్టాలు తొలగించి కేవలం 4 కోడ్‌లుగా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సింగరేణిలో ఓసీపీలు, గనుల్లో బొగ్గు ఉత్పత్తి.. రవాణా పనులు కార్మికులకే కల్పించాలని, కొత్త గనులు ఏర్పాటు చేయాలని, సిక్ లీవులు.. ఎన్‌క్యాష్‌మెంట్ కల్పించాలని, 2016 నుంచి పెరిగిన రూ. 20 లక్షల గ్రాట్యుటీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### టీబీజీకేఎస్‌లో 100 మంది చేరిక

శ్రీరాంపూర్ ఎస్సార్పీ-3గనికి చెందిన వివిధ యూనియన్ల నాయకులు, కార్మికులు 100 మంది శుక్రవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో చేరారు. యూనియన్‌లో చేరిన వినోద్, నరేశ్, సర్దార్ చంద్రశేఖర్, నాయకులు జగదీష్, దేవేందర్‌రెడ్డి, రమేశ్, రాజయ్య, బొడ్డు శంకర్, ఎస్ మొగిళి, శ్రీకాంత్, బాలకృష్ణ, అందె రమేశ్, ఆకాశ్, శ్రావణ్, బండారి సాయికిరణ్, గడుదాసు సాయికిషోర్, ఫయీమ్, దుర్గం వ శిష్ట, రాజిరెడ్డి, ఆనిల శివకృష్ణ తదితరులకు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడి కండువాలు కప్పి సంఘంలోకి స్వాగతం పలికారు. డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, కేంద్ర కార్యదర్శి పానుగంటి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్‌రెడ్డి, కేంద్ర కమిటీ సభ్యుడు ఎండ్లాల, సాధుల భాస్కర్, గడ్డం మహిపాల్ రెడ్డి, బుస్స రమేశ్, గొర్ల సంతోష్, ఉత్తేజ్‌రెడ్డి, వెంగల కుమారస్వామి, పిట్ కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, రాజునాయక్, దుర్గం రవికుమార్, సహాయ కార్యదర్శులు నరేశ్, సల్మాన్, జైపాల్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జి పవన్‌కల్యాణ్, నాయకులు తిరుపతిరెడ్డి, నిమ్మపూడి శ్రీనివాస్, గోపతి మల్లేశ్, సంగతి తిరుపతి, జంగా తిరుపతి రెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, గంగాధ ర్, సుభాష్, వినోద్, నరేశ్, బాలసా ని రమేశ్, అల్లం రాజయ్య, శంక ర్, దేవేందర్ రెడ్డి, జంగ సంతోష్ రెడ్డి, అనిరుధ్, సిరాజ్‌పాషా, గంగాధర్, సతీశ్‌యాదవ్, వెంకటేశ్, ప్రమోద్, తనువుల బాలు, సంతో ష్, గోదారి శ్రీధర్, మంకు కార్తీక్, ప్రశాంత్, కిరణ్, సందీప్ పాల్గొన్నారు.



ఎస్సార్పీ-3 గనిలో టీబీజీకేఎస్‌లో చేరిన యువ కార్మికులతో కలిసి నినదిస్తున్న అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

# అప్రమత్తంగా ఉండాలి

**ఎస్టీపీపీ జీఎం శ్రీనివాసులు**

జైపూర్, మే 9 : దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సెక్యూరిటీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్టీపీపీ జీఎం శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం జైపూర్‌లోని ఎస్టీపీపీ పరిపాలనా భవనంలో సీఐఎస్‌ఎఫ్ ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. పోలీసులు, సింగరేణి యాజమాన్యం సూచనల మేరకు సింగరేణి పవర్ ప్లాంటు ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలని, విధులకు వచ్చేటప్పుడు గుర్తింపు కార్డు తప్పక తెచ్చుకోవాలని సూచించారు. ప్లాంటుకు వచ్చే వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కొత్త వ్యక్తుల పై నిఘా ఉంచాలని సూచించారు. అనుమాని త వ్యక్తులపై సీఐఎస్‌ఎఫ్ కంట్రోల్ రూం నం. 8332974224కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్‌ఆఫ్‌వోఅండ్‌ఎం జైన్‌సింగ్, ఏజీఎం ఈఅండ్‌ఎం మదన్‌మెహన్, సీఐఎస్‌ఎఫ్ కమాండెంట్ చంచల్ సర్కార్, పీఎంపీఎల్ ప్లాంటు హెడ్ అఖిల్‌కుమార్, పీఈఎస్ ప్లాంట్ హెడ్ రమేశ్ చంద్ర, డీజీఎం సివిల్ అజలుల్లా ఖాన్ పాల్గొన్నారు.



ఎస్టీపీపీలో సీఐఎస్‌ఎఫ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జీఎం శ్రీనివాసులు

# ఆంధ్రా టూ ఆసిఫాబాద్

## జిల్లాలో జోరుగా నకిలీ పత్తి విత్తనాల దందా



ఈ నెల 7న పెంచికల్ పేట్‌లో పట్టుబడ్డ నకిలీ పత్తి విత్తనాలు

- సీజన్‌కు ముందే తెప్పిస్తూ అమాయక రైతులకు అంటగడుతున్న వైనం
- టాస్క్‌ఫోర్స్ బృందాల ప్రత్యేక నిఘా.. తనిఖీలు
- ఇటీవల రూ.22.50 లక్షల విలువైన 7 క్వింటాళ్లు పట్టివేత
- దందాలో మంచిర్యాలకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సహా ఆంధ్రా వ్యక్తి

కుమ్రం భీం ఆసిఫాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ) : జిల్లా యంత్రాంగం ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా నకిలీ పత్తి విత్తనాల దందా ఆగడం లేదు. గతంలో మహారాష్ట్ర నుంచి ఎక్కువగా సరఫరా చేసిన వ్యాపారులు, ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ నుంచి అత్యధికంగా దిగుమతి చేసుకుంటూ దందా సాగిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇటీవల పెంచికల్‌పేట్‌లో పట్టుబడ్డ పత్తి విత్తనాలు ఆంధ్రా ప్రాంతం నుంచే వచ్చినట్లుగా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది గుర్తించడం ఇందుకు బలం చేకూరుస్తున్నది.

### మోసపోతున్న రైతులు

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోకి పెద్ద ఎత్తున వివిధ మార్గాల నుంచి నకిలీ విత్తనాలు వస్తున్నాయి. వానకాలం సీజన్ ప్రారంభం కావడానికి దందా జోరుగా సాగుతున్నది. గోనే సంచుల్లో నకిలీ విత్తనాలు గ్రామాల్లోకి చేరవేసి అమాయక రైతులకు అంటగడుతున్నారు. నకిలీ విత్తనాలు గుర్తించేలా ఉండకపోవడంతో రైతులు వాటిని కొనుగోలు చేసి మోసపోతున్నారు. సాధారణంగా బ్రాండెడ్ కంపెనీలు విక్రయించే విత్తనాలు, మందులపై వాటిని తయారు చేసిన తేదీ, ఎక్స్‌పైరీ తేదీ, లాట్ నంబర్లు తదితర వివరాలు ఉంటాయి. బ్రాండెడ్ కంపెనీలు తయారు చేసినట్లుగా నకిలీ విత్తనాల కంపెనీలు కూడా అదేస్థాయిలో ప్యాకెట్లను ముద్రించి మార్కెట్‌లోకి సరఫరా చేస్తున్నారు. కానీ, వీటిపై విత్తనాలు తయారు చేసిన తేదీ.. ఎక్స్‌పైరీ తేదీ.. లాట్ నంబర్ వంటి వివరాలు ఉండవు. ఏదో ఒక పేరుతో ప్యాకెట్లను తయారు చేసి సరఫరా చేస్తుంటారు.

### ప్రత్యేక బృందాల నిఘా

ఆసిఫాబాద్ జిల్లాలో ఎరువులు, విత్తనాలు అమ్మేందుకు లైసెన్సలు పొందిన డీలర్లు 251 మంది ఉన్నారు. వీరంతా తమ దుకాణాల ద్వారానే విత్తనాలు, ఎరువులు అమ్ముతున్నారు. నకిలీ విత్తనాలను లైసెన్స్ పొందిన వారే తెప్పిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఫర్టిలైజర్స్‌ను తనిఖీ చేస్తున్నారు. నిషేధిత విత్తనాలు, గ్లైసిల్‌లను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నారు. ఆసిఫాబాద్ జిల్లాకు పొరుగున్న ఉన్న రాష్ట్రాల నుంచి సరఫరా అయ్యే నకిలీ విత్తనాలపై నిఘా పెడుతున్నారు. గతంలో నకిలీ విత్తనాలు సరఫరా చేస్తూ పట్టుబడిన వారిపై కూడా దృష్టి సారిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ జిల్లాలోనికి ప్రవేశించే రహదారుల వద్ద చెక్‌పోస్టులు పెట్టారు. వాంకిడి బార్డర్ వద్ద చెక్‌పోస్టుతోపాటు సిర్పూర్-టీలోని వెంకట్రావ్‌పేట్, హుడ్కిలి, చింతలమానేపల్లిలోని గూడెం వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అటు ఆంధ్రా ప్రాంతం నుంచి వచ్చే నకిలీ పత్తి విత్తనాలను కూడా అడ్డుకునేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

### నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

జిల్లాలో ప్రత్యేక నిఘా పెట్టిన అధికారులు ఇటీవల పలుచోట్ల నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నారు. నెల క్రితం చింతలమానేపల్లిలో రూ. 10.50 లక్షల విలువ చేసే 3 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను పట్టుకున్నారు. అలాగే ఈ నెల 7న పెంచికల్‌పేట్ రూ. 12 లక్షల విలువైన 4 క్వింటాళ్లను స్వాధీనం చేసుకొని నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఇందులో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఊష సుబ్బారావుతో పాటు భీమిని మండలం సోమగూడెంకు చెందిన రాచకొండ నగేశ్, సోమగూడెంకు చెందిన ఇనుముల రవితో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా ఆత్మకూరుకు చెందిన పలమరి సురేషన్ ఉండడం విశేషం.